# ప్రేమ పురాణం

-దీవి లక్ష్మీరాజేశ్వరి

(గత సంచిక తరువాయి)

"యస్! నీ కెంత కావాలో చెప్పు" అంటూ ఇమ్రాన్ దీనార్ల నోట్ల కట్టల్ని తీశాడు.

తన టేబుల్ మీద అంత ధనరాశిని చూసి సంజయ్ కళ్ళు ఒక్కసారిగా మిరుమిట్లు గొలిపినట్లు అయిపోయాయి. కాని వెంటనే తనను తాను కంట్రోల్ చేసుకున్నాడు.

శూన్యదృక్కులతో

ఇమ్రాన్‌ని చూడ

సాగాడు. "ఇరవై

వేల దీనార్లు .

. ఈ రోజు రాత్రి

సర్వం మరచి

పోవటానికి సరి

పోవం

...య్

కళ్ళల్లోకి

చూస్తూ అడిగాడు

ఇమ్రాన్



"కవిగారూ! ఏ ప్రపంచాల్లో విహరిస్తున్నారు?"

ఇమ్రాన్ చేయి భుజం మీద పడడంతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు సంజయ్.

ఆశ్చర్యంలో ఇమ్రాన్ ముఖంలోకి పరికించి చూశాడు.

ఇమ్రాన్ ముఖం ఆనందంతో వెలిగిపోతుంది.

ఇప్పుడే అతను సులేమాన్ గదిలోంచి బయటికి వచ్చాడు. రావటం రావటం అతను సంజయ్ భుజం తట్టి అతనికి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు. ఎంతో స్వతంత్రంగా మళ్ళీ సంజయ్ జేబులోంచి సిగరెట్టు పెట్టె లాగేసుకున్నాడు.

సంజయ్ కంగారుగా సులేమాన్ కేబిన్ కేసి చూశాడు.

"మామయ్య ఇంటికి వెళ్ళిపోయారు. విశ్రాంతి తీసుకోటానికి ఇక మనకేం భయం లేదు"

"నేను కవినని ఎవరు చెప్పారు.మీకు?" సంజయ్ పూర్తిగా ఈ లోకంలోకి వచ్చి అడిగాడు.

"కూర్చున్నవాడు కూర్చున్నట్టు వేరే లోకాలకు వెళ్ళిపోయేవాళ్ళి, మధ్య మధ్య అన్యమనస్కంగా ఏదేదో. మాట్లాడేవాణ్ణి, ఒక్క మాటలో చెప్పాలంటే వాస్తవ ప్రపంచాల్ని వదలిపెట్టి ఊహాలోకాల్లో విహరించే వాళ్ళే మేం కవి అనే ముద్దు పేరుతో పిలుస్తుంటాం"

"ప్రపంచ వాస్తవం ఏమిటో తెలుసా మీకు?" తీక్షణంగా ఇమ్రాన్ కేసి చూస్తూ అడిగాడు సంజయ్.

"నేడే సుఖం. నేడే నిజం. బతకాలనుకుంటే వున్న పళంగా అనుభవించు అంతే."

"జీవితం అంటే కేవలం ఈ రోజు మాత్రమే కాదు ఇమ్రాన్. అది గతంలో ప్రారంభమై వర్తమానం నుంచి భవిష్యత్తు దిశగా సాగే ఒక క్రమం"

"ఇవన్నీ ఉత్త పిచ్చి మాటలు. చేతగానివాళ్ళ కబుర్లు"

"మీలాంటి సమర్థులు ఏమనుకుంటారు మరి?"

"పాత జ్ఞాపకాల్నీ, రేపటిని గురించిన కలల్ని భూస్థాపితం చేయాలని"

"మీరు చేస్తున్నది భూస్థాపితం కాదు. ధనరాశుల కింద ఖననం చేస్తున్నారు."

"ఈ రోజు రాత్రికి ఏం చేస్తారు?"

"ఎంజాయ్! నీలోఫర్ మహల్ గెలుచుకున్న ఆనందంలో మామయ్య బహుమానంగా ఇచ్చారు నాకు' '

"ఇంత పెద్ద మొత్తం ఒక్క రాత్రికి ఖర్చు పెట్టేస్తారా?"

"ఆయిల్ మీద వస్తూన్న ఆదాయాన్ని నీళ్ళలా ఖర్చు పెడితే తప్పేముంది?"

"అలా అయితే దీన్ని ఆపేయాలి. ఆయిల్ దేవత గనక ఆగ్రహిస్తే కోట్లాది జనం నరకాగ్నిలో మాడి మసైపోతారు."

"అందుకే మనం సాధ్యమైనన్ని స్వర్గసౌఖ్యాలు అనుభవించాలి. ఈ రోజు నిన్ను కూడా స్వర్గానికి తీసుకెళతాను"

"నన్నా!?" ఆశ్చర్యంగా అడిగాడు సంజయ్.

"అవును. నువ్వు కాదనటానికెక్కడా వీల్లేదు"

"ఎందుకని?"

"సంజయ్ మిత్రుని ఇంటికి నేను ఈ రోజు ఎందుకు వెళ్తున్నాను. రాత్రికి ఆలస్యంగా వస్తానని చెప్పాను మామయ్యతో"

"మళ్ళీ నా భుజం మీదే తుపాకి పెట్టి పేల్చావన్నమాట!"

"నువ్వంటే మామయ్యకి బాగా నమ్మకం గదా! అందుకని తప్పలేదు"

"నీ పుణ్యమా అంటూ నా మీద ఆయనకున్న నమ్మకం అంతా ఏదో ఒకనాడు తప్పనిసరిగా నాశనం కాగలదని అనుమానంగా వుంది నాకు"

"అలాంటి అనుమానం ఏం వద్దు. నీ మీద ఈగ వాలకుండా చూసుకునే బాధ్యత నాది"

"ఎక్కడికి వెళ్ళాలి?"

"మధువూ మగువలు ఐక్యమై మత్తిల్లజేసే భూలోక స్వర్గానికి!"

"కానీ ఈ దేశంలో అవన్నీ నిషిద్ధం కదా!?"

"అది కేవలం పేదవాళ్ళకి పరిమితం. ధనవంతునికి ఇక్కడ ఏదీ నిషిద్ధం కాదు. నేను అమెరికన్ క్లబ్ మెంబర్ని. అక్కడ మగువల సౌందర్యం మధువులో మునిగి మత్తిల్లి నాట్యం చేస్తుంది. దానికి అనుగుణంగా సమస్త విశ్వం ఉర్రూతలూగుతుంది"

"సరే, నేను అక్కడికి వచ్చి మాత్రం చేసేదేముంది? నువ్వు చెప్పే పనుల్లో ఏ ఒక్కటీ నా వల్ల అయ్యేది కాదు"

"కళ్ళున్నాయి గదా, చూసి ఆనందించు. త్వరగా రెడీ అవాలి మరి!"

"అయితే...."

"అయితే గియితేలు ఇపుడేం కుదరవు. నువ్వు బయలుదేరుతున్నావు. అంతే"

* * *

షార్జా నగరం!

అమెరికన్ క్లబ్!

అరబ్బుల ఐశ్వర్యాన్ని ఆకర్షించే భూతల స్వర్గం!

ఇమ్రాన్‌తో పాటు సంజయ్ క్లబ్బులోకి అడుగుపెట్టాడు.

పాశ్చాత్య సంగీతం, ఫ్రెంచి సుగంధ పరిమళాలు వాళ్ళకు సాదర స్వాగతం పలికాయి.

క్లబ్ వాతావరణాన్ని చూసేసరికి మంత్రముగ్ధుడైపోయాడు సంజయ్.

అదొక అద్భుతమైన మంత్ర నగరిలా తోచింది అతని కళ్ళకు!

మెరుపులతో మిరుమిట్లు గొలిపే వస్త్రాలు!

యవ్వన సౌందర్యాలు కలగవలసిన ఆకర్షణ!!

మధువు, మధు పాత్రికలు, సాఖీలు- సమ్మోహనమైన వాతావరణం!

రంగు రంగుల మసక వెలుతురులో కలలో మునిగి వున్నట్టు విచిత్రంగా కనిపిస్తోంది.

ఇమ్రాన్ చెప్పింది అబద్ధం కాదు.

మధువు, మగువల ఉన్మాదంలో సమస్త విశ్వాన్నీ ఉర్రూతలూగించే శక్తి అక్కడి వాతావరణానికి వుంది.

ఇరువురూ ఒక ప్రత్యేక ప్రదేశంలోకి వెళ్ళారు.

ఆ స్థలం వాళ్ళ కోసం ప్రత్యేకంగా ముందే రిజర్వ్ అయి వుంది.

సంజయ్ అప్పడప్పడే బయటికి వస్తున్నాడు.

ఏళ్ళ తరబడిగా తనను అణచివేస్తూ వస్తూన్న ఒక్కో బరువూ మెల మెల్లగా తొలగించుకోసాగాడు. అతని మస్తిష్కం తాలూకు ఆలోచనా తంత్రులు ఒకటొకటిగా బలహీనపడడం ప్రారంభమైంది. అతని శరీరంలో, నరాల్లో, ధమనుల్లోంచి ప్రవహిస్తున్న రక్తం మెలమెల్లగా వేడెక్కసాగింది.

ఇంతలోకి ఒక అర్ధనగ్న సుందరి వచ్చి ఇమ్రాన్ బుగ్గపై ముద్దు పెట్టింది. సంజయ్ బుగ్గ మీద చిటికె వేసింది.

అనుకోని ఈ సంఘటనకి ఉలిక్కిపడ్డాడు సంజయ్!


సంజయ్ బెదిరిపోవటం చూసి కిలకిల నవ్వింది ఆ అర్ధనగ్న సుందరి.

ఆమె ఇమ్రాన్ ఒళ్ళో కూచుని అతని మెడ చుట్టూ చేతులు వేసి ముద్దులతో నింపేసింది. తర్వాత నవ్వుకుంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయింది.

సంజయ్ తనను తాను సంబాళించుకోడానికి నానా తంటాలు పడసాగాడు. అతని శరీరం ముచ్చెమటలతో తడిచిపోసాగింది.

కొద్ది నిమిషాలు గడచిపోయాయి.

ఇంతకుముందు వచ్చి వెళ్ళిన యువతి మళ్ళీ వచ్చింది. ఈసారి ఆమె చేతుల్లో ఒక ట్రే వుంది. ఆ ట్రేలో రెండు గ్లాసులున్నాయి. ఒక గ్లాసు చిక్కని పానీయంతోనూ, రెండో గ్లాసు పల్చని పానీయంతోనూ నిండి వుంది.



## •••• గాంధీజీ •••• దుప్పటిని కుట్టిన వేళ!!

బాపూజీ సేవాగ్రాంలో వున్న రోజులవి. అక్కడి గోశాలలో ఓ అబ్బాయి పని చేసేవాడు.

చలికాలం రోజులవి. విపరీతమైన చలి వేస్తోంది. ఆ పని అబ్బాయి గోసాలలోనే పడుకునేవాడు. కప్పుకోడానికి మంచి దుప్పటి లేదు ఆ పనిఅబ్బాయికి.

ఒకసారి బాపూజీ గోసాలకు వచ్చి ఆ పని అబ్బాయి భుజం మీద చెయ్యి వేసి "నీవు ఇక్కడే పడుకుంటున్నావా? నీకు చలివేయడం లేదు కదా?" అని అడిగాడు. ఆ పనిపిల్లవాడు కప్పుకునే దుప్పటిని చూశాడు.

గాంధీజీ తన కుటీరానికి వెళ్ళి కస్తూర్బాను పిలిచి పాత చీరెలు తీసుకురమ్మన్నాడు. పాత చీరెలు ఎందుకా అని కస్తూర్బా విభ్రాంతపోయింది. ఆవిడ కొన్ని పాత చీరెలు తెచ్చి ఇచ్చింది గాంధీజీకి-

గాంధీజీ పాత చీరలన్నీ కలిపి తానే స్వయంగా కుట్టి ఓ దుప్పటిని తయారుచేశాడు. గోసాలలో పని చేసే పిల్లవాడిని పిలిచి అతనికి ఇచ్చాడు.

మరునాడు బాపూజీ గోసాలకు వెళ్ళినప్పుడు ఆ పనిపిల్లవాడు "బాపూజీ! ఇపుడు నాకు బాగా నిద్రపడుతున్నది" అని చెప్పాడు.

ఆ తరువాత బాపూజీ మహదేవ దేశాయితో ఆయన పాత ధోవతులను తెప్పించుకుని అవన్నీ కలిపి కుట్టుకొని తన కోసం ఒక దుప్పటిని తయారుచేసుకున్నాడు.

— ఎ. పండరినాథ్.

చిక్కటి పానీయం వున్న గ్లాసును ఇమ్రాను ముందు, పల్చని పానీయం గ్లాసును సంజయ్ ముందు పెట్టింది.

ఇమ్రాన్‌కిచ్చింది విస్కీ అని తెలుసుకోవటానికి ఎక్కువ సమయం పట్టలేదు సంజయ్‌కి. అయితే తన ముందు పెట్టిన గ్లాసులో పోసిన వస్తువేమిటన్నదే అతనికి అర్థం కాలేదు.

ఇమ్రాన్ తన గ్లాసునందుకుని సంజయ్‌ని కూడా గ్లాసు అందుకోవలసిందిగా సైగ చేశాడు.

"నేను డ్రింక్ తీసుకోనని నీకు తెలుసుకదా సంజయ్!"

"అది మద్యం కాదు! షాంపేన్! ఈ క్లబ్‌లోకి మొదటిసారిగా అడుగుపెట్టేవారికి దీనితోనే స్వాగతం పలకటం ఇక్కడి ఆనవాయితీ!" గలగలా నవ్వేసింది ఆ యువతి.

"నేను తాగను. మద్యం అంటే ఏమిటో, దాని గుణం, లక్షణాలేమిటో నాకు తెలును"

"ఓహ్! నో ఇటీజ్ యాన్ ఇన్‌సల్ట్" ఆ అమెరికన్ యువతి సంజయ్ కేసి చూసి కన్ను గీటింది. ఆమె అత్యద్భుతమైన భంగిమలో గ్లాసు నందుకుని సంజయ్ పెదవుల కానించింది.

"ఇక్కడి మర్యాదల్ని కూడా కాస్తంత గౌరవించు. కనీసం రెండు సిప్స్. పూర్తిగా తిరస్కరించావంటే సాఖీ హృదయం ముక్కలై పోతుంది" కవితాత్మకంగా కప్పించాడు ఇమ్రాన్.

ఇమ్రాన్‌కు తగిన జవాబు ఇద్దామనుకున్నాడు సంజయ్. కానీ అది సాధ్యం కాలేదు. అమెరికన్ యువతి విజయవంతంగా అతనితో షాంపేన్‌ని సిప్ చేయించగలిగింది. అనంతరం ఆ యువతి కిలకిల నవ్వుతూ 'వెల్‌కమ్ టు అవర్ క్లబ్' అంటూ అమాంతం అతని పెదాల్ని ముద్దాడింది. అతని గ్లాసులో మిగిలిన షాంపేన్‌ని ఒకే ఒక గుక్కలో గటగటా తాగేసింది.

సంజయ్ అలా చూస్తూ వుండిపోయాడు.

ఉన్నట్టుండి చప్పట్లు వినిపించాయి.

సంజయ్ తేరుకుని చప్పట్ల కేసి దృష్టిని సారించాడు. ముగిసిన నృత్యానికి స్పందించి అక్కడి ప్రేక్షకులు చేస్తూన్న కరతాళ ధ్వనులవి.

కొద్దిసేపటి తర్వాత సంజయ్ ముందు విస్కీ గ్లాసు వచ్చేసింది.

"నా శీలం పాడుచేయదలిచావా?" ఇమ్రాన్ కేసి సూటిగా చూస్తూ అడిగాడు సంజయ్.

"ఇంకా నీకు శీలం ఏమిటి? ఇందాకనే పోయింది నీ శీలం" చిలిపిగా నవ్వాడు ఇమ్రాన్.

"అది కాదు ఇమ్రాన్. నేను ఒకప్పుడు తాగేవాణ్ణి. పూర్తిగా మానేశాను. నన్ను అర్థం చేసుకో' '

"అయితే ఈ రోజు నుంచి మళ్ళీ ప్రారంభించు. ఎలాగూ ఒక సిప్ చేశావు గదా!"

"ఇంతకూ నువ్వు నన్ను పూర్తిగా ముంచివేయదలచుకున్నావ్!"

"జీవిత మాధుర్యం అంతా మునిగిపోవటంలోనే వుంది బ్రదర్!" అంటూ ఇమ్రాన్ ఒక గట్టి నిట్టూర్పు విడిచాడు. గ్లాసును అందుకుని సంజయ్ ముందు పెట్టి వున్న గ్లాసును తాకించాడు. ఆ తర్వాత సిప్ చేశాడు.

సంజయ్ ఏమనుకున్నాడో ఏమో, తన గ్లాసు నందుకుని 'ఛీర్స్' అంటూ పెదవుల కానించాడు.

సంజయ్ అలా అలా ఒకదాని తర్వాత ఒకటిగా సిప్ చేస్తున్నాడు. అతని ముఖం వికసించటం ప్రారంభించింది. చాలాకాలం తర్వాత అతని శరీరంలోంచి నరాల్లోంచి, ధమనుల్లోంచి సంగీతం వినిపించసాగింది.

శత సహస్ర సన్నాయి వాద్యాల సమ్మేళనమయింది సంజయ్ శరీరం!

'హేపీగా వుంది కదూ?!"

"నిన్ను కాదనలేను కదా! నువ్వు నా యజమానివి!"

"అలా అనకు. నేను నిన్ను స్వంత అన్నలా చూసుకుంటున్నాను. నేను ఎన్నడూ నీ ముందు యజమానిలా ఫీల్ కాలేదు. ఎన్నడూ నిన్ను ఉద్యోగిగా చూడలేదు. నిన్ను పూర్తిగా స్నేహంలోకి తీసుకుందామనుకుంటున్నాను"

"వద్దు సంజయ్. నన్ను నీ అన్నగానే వుండనీ. మనిద్దరి మధ్య వైరం వచ్చినా భరించవచ్చు. స్నేహం శత్రుత్వంలోకి మారితే భరించటం కష్టం. మృత్యువు ఒక్కటే అప్పుడు పరిష్కార మార్గం కాగలదు"

"కానీ మన మధ్య దూరం కొనసాగటం నాకు నష్టటం లేదు"

"మన ఇద్దరి మధ్య వున్న దూరం వాస్తవానికి ఇద్దరు వ్యక్తుల మధ్య వున్న దూరం కాదు. రెండు భిన్న సంస్కృతులకు మధ్య వున్న దూరం. రెండు భిన్న సంప్రదాయాలకు మధ్య వున్న దూరం... కానీ ఇకముందు మాత్రం దయచేసి నన్ను ఇలా ఇరకాటంలో పెట్టకు. ప్లీజ్!" మద్యం అనరాతో చాలా విషయాలు ఈ సందర్భంగా ఇమ్రాన్‌కి చెప్పాలనిపించినప్పటికీ మధ్యలోనే ఆపేశాడు సంజయ్.

'ఏం? ఎందుకని?'

'నేను నీ అన్నలాంటివాణ్ణికదా! నీకు ఏది మంచిదో కాదో ఆలోచించాల్సిన బాధ్యత ఎంతోకొంత నామీద వుంటుంది. నేను నీవెంటపడి విలాసాల్లో మునిగిపోవటంకాదు. నిన్ను నేను ప్రభావితంచేసి నీకు ఏ మార్గం మంచిదో ఆ మార్గంలోనే నువ్వు నడిచేలా చూడటం నా విధి.

'షాహీన్ గురించి నువ్వేం కంగారుపడకు. ఆమె మోడరన్ గర్ల్. లండన్‌లో చదువుకుంది. పాశ్చాత్య నృత్యాలు, సంగీతాలన్నా ఆమెకు చాలా ఇష్టం. ఇలాంటి పార్టీల్లో ఆమె అప్పుడప్పుడూ షాంపేన్ కూడా తీసుకుంటుంది. ఈ విషయాల్లో నన్ను తప్పుపట్టేంతటి పాతకాలంనాటి మనిషి కాదు షాహీన్.'

'కానీ ఆ అమ్మాయి భారతీయ వనిత అయితే మాత్రం నిన్ను ఎప్పటికీ క్షమించదు. ఎప్పటికీ నీతో సహకరించదు. ఆమె భర్త చితాగ్నితో భస్మం కావటానికి సయితం సంసిద్ధమవుతుంది. కానీ భర్త నిప్పుతో చెలగాటాలాడతానంటే ఎప్పటికీ సహించదు. నిబద్ధత ఆమె ధర్మం! సౌశీల్యం ఆమె ఆభరణం!'

**— సశేషం**

## అధికార దుర్వినియోగం ఎరుగని లాల్ బహదూర్ శాస్త్రి

లాల్ బహదూర్ శాస్త్రి కేంద్రంలో హోం మంత్రిగా వున్నప్పటి సంఘటన ఇది–

కేంద్రంలో హోం శాఖను నిర్వహించే వ్యక్తి తనకు కావలసిన ఏ సౌకర్యాన్నైనా సులభంగా కల్పించుకోవచ్చును. అయితే శాస్త్రిజీ స్వభావం మాత్రం ఇందుకు భిన్నమైనది. ప్రతి పనీ క్రమంగానే రూల్ ప్రకారంగానే జరగాలి అని అంటూ వుండేవాడు. ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని చాటే ఒక సంఘటన ఇది.

ఆ రోజుల్లో లాల్ బహదూర్ శాస్త్రి అలహాబాద్‌లో ఒక ప్రైవేట్ ఇంట్లో కిరాయి కుంటున్నాడు. ఆ ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయమని కోర్టు ద్వారా నోటీసు పంపించాడు శాస్త్రిజీకి.

శాస్త్రిజీ మరేం మాట్లాడకుండా ఇల్లు ఖాళీ చేసి మరో కిరాయి ఇల్లు చూసుకున్నాడు. అయితే శాస్త్రిజీ అప్పటికే ప్రభుత్వ క్వార్టర్ కోసం అప్లై చేసుకుని వెయిటింగ్‌లో వున్నాడు.

శాస్త్రిజీ స్నేహితుడు విశ్వంభర్‌నాథ్ పాండే ప్రభుత్వ అధికారులను "శాస్త్రిజీకి ఇల్లును తొందరగా ఇచ్చివేయాలని" ఒత్తిడి చేశాడు. వారిని విలదీసినప్పుడు వారిచ్చిన జవాబిది–

"శాస్త్రిజీ తనకు ఇల్లును సీనియారిటీ ప్రకారంగానే ఇవ్వమని మాకు ప్రత్యేకంగా చెప్పారు. నా కోసం ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని కూడా గట్టిగా చెప్పారు"

— నాథ్